# శ్రేష్ఠ పదవి పొందడానికి ఆధారం - మురళి .......7-12-83

మురళీధరుడైన బాప్‌దాదా తన మురళీధరులైన పిల్లలతో మాట్లాడుతున్నారు:-

ఈరోజు మురళీధరుడైన బాబా మురళీపై స్నేహం ఉన్న పిల్లలను చూస్తున్నారు. ఎంతగా మురళీధరుడైన బాబాతో స్నేహం ఉంది? ఎంతగా మురళీతో స్నేహం ఉంది అని చూస్తున్నారు. మురళీకి ఎంతగా లీనం అయిపోతారు. దేహం యొక్క తెలివి కూడా మర్చిపోయి దేహీగా అయిపోయి విదేహి బాబా ద్వారా వింటున్నారు. కొద్దిగా కూడా దేహధారి స్మృతి యొక్క తెలివి లేదు. ఈ విధితో లీనం అయిపోయి సంతోషంలో నాట్యం చేస్తున్నారు. స్వయాన్ని భాగ్యవిధాత బాబా ఎదురుగా పదమాపద భాగ్యవంతులుగా భావించి ఆత్మిక నషాలో ఉంటున్నారా? ఎలాగైతే ఈ ఆత్మిక నషా, మురళీధరుల యొక్క మురళి నషా ఎక్కితే స్వయం ఈ భూమి మరియు దేహం నుండీ అతీతంగా ఎగురుతున్నట్లు అనుభవం చేసుకుంటున్నారు. మురళీ యొక్క రాగం అంటే మురళీ యొక్క పాట మరియు రహస్యంతో మురళీధరుడైన బాబాతో పాటూ అనేక అనుభవాలు నడుస్తున్నారు. ఒక్కొక్కసారి మూలవతనం, ఒకసారి సూక్ష్మవతనంలోకి వెళ్తున్నారు. ఒక్కొక్కసారి మీ రాజ్యంలోకి వెళ్తున్నారు. ఒక్కొక్కసారి లైట్‌హౌస్ మైట్‌హౌస్‌గా అయ్యి దు:ఖీ అశాంతి ప్రపంచంలోని ఆత్మలకు సుఖశాంతి యొక్క కిరణాలు ఇస్తూ రోజూ మూడులోకాలూ విహరిస్తున్నారు. ఎవరితో? మురళీధరుడైన బాబాతో. మురళీ వింటూ వింటూ అతీంద్రియసుఖం యొక్క ఊయలలో ఊగుతున్నారు. మురళీధరుని మురళీ యొక్క పాటతో అవినాశీ ఆశీర్వాదాలు అనే మందు లభిస్తున్నది. దాని ద్వారా తనువు, మనస్సు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. మత్తులో లీనం అయిపోయి నిశ్చింతా చక్రవర్తిగా అయిపోతున్నారు. స్వరాజ్యాధికారిగా అయిపోతున్నారు. అలాగే విధిపూర్వక మురళీపై స్నేహం ఉన్న పిల్లలను చూస్తున్నారు. ఒకే మురళీ ద్వారా కొంతమంది రాజులుగా అవుతున్నారు. కొంతమంది ప్రజలుగా అవుతున్నారు. ఎందుకంటే విధి ద్వారా సిద్ధి వస్తుంది. ఎంతగా ఎవరు విధి పూర్వకంగా వింటారో అంతగానే సిద్ధి స్వరూపులుగా అవుతారు. ఒకరు విధి పూర్వకంగా వినేవారు అంటే లీనం చేసుకునేవారు రెండవవారు నియమ పూర్వకంగా కొంచెం లీనం చేసుకుంటున్నారు. కొంచెం లీనం చేసుకుంటున్నారు. కొంచెం వర్ణన చేసేవారు. మూడవవాళ్ళ విషయమే లేదు. యదార్థంగా విధి పూర్వకంగా వినేవారు మరియు లీనం చేసుకునేవారు, స్వరూపంగా అవుతారు. వారి యొక్క ప్రతీ కర్మ మురళీ స్వరూపంగా ఉంటుంది. మిమ్మల్ని మీరు అడగండి - ఏ నెంబర్‌లో ఉన్నాను? మొదటి నెంబరా లేక రెండవ నెంబరా? మురళీధరుడైన బాబాపై గౌరవం అంటే మురళీ యొక్క ఒక్కొక్క మాటపై గౌరవం ఉండాలి. ఒక్కొక్క వాక్యం 2,500 సంవత్సరాల సంపాదనకి ఆధారం. కోట్ల సంపాదనకి ఆధారం ఆ లెక్కతో చూస్తే ఒక్క వాక్యం మిస్ అయ్యాం అంటే కోట్ల సంపాదన మిస్ అయినట్లు. ఒక్కొక్క వాఖ్యం ఖజానాల భండారాని తయారుచేస్తుంది. కర్మలగతి ఎంత గుహ్యమైనదో అలాగే విధి పూర్వకంగా మురళీ వినటం, లీనం చేసుకునే గతి కూడా అతి శ్రేష్ఠమైనది. మురళీయే బ్రాహ్మణజీవితం యొక్క శ్వాస. శ్వాస లేకపోతే జీవితం లేదు. అనుభవీ ఆత్మలే కదా. మిమ్మల్ని మీరు రోజూ పరిశీలించుకోండి. ఈ రోజు ఈ మహత్వ పూర్వకమైన, విధి పూర్వకమైన మురళీ విన్నాను. అమృతవేళ యొక్క ఈ విధి రోజంతా ప్రతీ కర్మలో సిద్ధి స్వరూపులుగా మరియు


Created by Universal Document Converter

సహజంగా తయారుచేస్తుంది. అర్ధమైందా. క్రొత్త క్రొత్త వారు వచ్చారు కదా. అందువలన లాస్ట్ నుండి ఫాస్ట్‌గా వెళ్ళిపోయే విధానం వినిపిస్తున్నాను. దీని ద్వారా వేగంగా వెళ్ళిపోగలరు. సమయం యొక్క దూరం ఈ విధి ద్వారా గేలప్ చేయగలరు. సాధనం అయితే బాప్‌దాదా వినిపిస్తారు. దీనితో ఏ పిల్లవాడి నింద మిగలకూడదు అని. వెనుక ఎందుకు వచ్చాం లేదా ఎందుకు పిలిచారు అని అనుకోకండి కానీ మీరు కూడా ముందుకు వెళ్ళవచ్చు. ముందుకి వెళ్ళండి శ్రేష్ఠ విధి ద్వారా శ్రేష్ఠనెంబర్ తీసుకోండి. నింద ఉండదు కదా. పరిశుద్ధమైన మార్గం చెప్తున్నారు. అన్నీ తయారైన తర్వాత వచ్చారు కదా. వచ్చిన వెన్నను తినే సమయంలో వచ్చారు. శ్రమ నుండి మొదటే ముక్తులు అయిపోయారు. ఇప్పుడు కేవలం తినండి మరియు జీర్ణం చేసుకోండి. సహజమే కదా మంచిది.

ఈవిధంగా సర్వ విధి సంపన్నులకి, సర్వ సిద్ధులను పొందేవారికి, మురళీధరుని యొక్క మురళీలో దేహం యొక్క తెలివి కూడా మర్చిపోయే వారికి, సంతోషం యొక్క ఊయలలో ఊగేవారికి, ఆత్మిక నషాలో మత్తులో యోగిగా ఉండేవారికి, మురళీధరుడు మరియు మురళీపై గౌరవం ఉంచుకునే వారికి, మాస్టర్ మురళీధరులకి, మురళీధరుని మురళీ స్వరూప పిల్లలకు బాప్‌దాదా యొక్క సాకారి మరియు ఆకారీ పిల్లలకు స్నేహ సంపన్న ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ఏకాగ్రత ద్వారా సర్వశక్తులు లభిస్తాయి ......12-12-83

ఏకాగ్రత యొక్క స్వ అభ్యాసి స్వరాజ్యాధికారి శ్రేష్ఠ ఆత్మలతో బాప్‌దాదా మాట్లాడుతున్నారు:-

ఈరోజు అందరూ బాబాని కలుసుకోవాలి అని ఒకే శుద్ధ సంకల్పంలో స్థితులయ్యి ఉన్నారు. ఒకే సమయం ఒకే సంకల్పము అనే ఏకాగ్రత శక్తి అతి శ్రేష్ఠమయినది. సంఘటన యొక్క ఒకే సంకల్పము ఏకాగ్రతాశక్తి ఏది కావాలంటే అది చేయగలదు. ఎక్కడ ఏకాగ్రతా శక్తి ఉంటుందో అక్కడ సర్వశక్తులు వెంటే ఉంటాయి. అందువలన ఏకాగ్రతా శక్తియే సహజ సఫలతకి తాళం చెవి. ఒక శ్రేష్ఠ ఆత్మ యొక్క ఏకాగ్రతా శక్తి కూడా అద్భుతం చేసి చూపించగలరు. కానీ అనేక శ్రేష్ఠ ఆత్మల యొక్క ఏకాగ్రతా శక్తి సంఘటన రూపంలో ఉంటే అద్భుతం చేయలేదా! ఎక్కడ ఏకాగ్రత ఉంటుందో అక్కడ శ్రేష్ఠత మరియు స్పష్టత స్వతహాగానే ఉంటుంది. ఏదైనా క్రొత్త ఆవిష్కరణ కోసం కూడా ఏకాగ్రత అవసరం. లౌకిక ఆవిష్కరణ అయినా కానీ ఆధ్యాత్మిక ఆవిష్కరణ అయినా కానీ ఏకాగ్రత అంటే ఒకే సంకల్పంలో స్థితులవ్వటం. ఒకే సంలగ్నతలో నిమగ్నమై ఉండాలి. ఏకాగ్రత అనేది అనేకవైపులకి భ్రమించడం నుండి సహజంగానే విడిపిస్తుంది. ఎంత సమయం ఏకాగ్రతా స్థితిలో స్థితులవుతారో అంతగా దేహం మరియు దైహిక ప్రపంచాన్ని సహజంగా మరచిపోగలరు. ఎందుకంటే ఆ సమయంలో దేనిలో లీనం అయిపోతామో అదే ప్రపంచం. ఇలా ఏకాగ్రతా శక్తి యొక్క అనుభవీలేనా! ఏకాగ్రతా శక్తి ద్వారా ఏ ఆత్మ యొక్క సందేశాన్ని ఆ ఆత్మ వరకు చేర్చగలరు. ఏ ఆత్మనైనా ఆకర్షించగలరు. ఏ ఆత్మ యొక్క ధ్వనిని అయినా గ్రహించగలరు. దూరంగా ఉండి ఏ ఆత్మకైనా సహయోగాన్ని ఇవ్వగలరు. ఆ ఏకాగ్రత గురించి తెలుసు కదా. ఒక బాబా తప్ప ఇంకేమి సంకల్పం ఉండకూడదు. ఒకే బాబాలో మొత్తం ప్రపంచం యొక్క సర్వప్రాప్తులు

Created by Universal Document Converter